# జ్యోతిష్యం - ఫలిత భాగము- జాతక చక్ర విస్లేషణలో - విద్యార్థులకు సూచనలు.

(ప్రొఫెసర్ :సి.యెస్ రావు, ఆస్ట్రో కౌన్సెలర్ ,డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు.ఆస్ట్రో కౌన్సెలర్.కాం)

1. జాతకచక్రములోని రాశుల,భావాల,గ్రహల సంకేతాలు దైవసంబంధమైనవి. ఆయాసంకేతాలు బోధించుటకు దైవబలము, దైవకృప అవసరము.

2. జాతకచక్ర విశ్లేషణ నిష్పక్షపాతంగాను, తటస్థంగాను ఉండాలి. అందువల్ల సహజమైన తప్పులను నివారించవచ్చు. దీనితో జ్యోతిష్యము వల్ల జాతకుని మనస్తత్వము పై చెడుప్రభావము కలుగదు.

3. జాతక ఫలితాలు తెలియచేయుటలో జాతకునికి అక్రమమైన విశ్వాశముకలిగించరాదు. అటులనే అనవసరపు భయాందోళన కూడా కలిగించరాదు.

4. దైవసంభంధమైన ఈ శాస్త్రము అందరికి ఉపయొగపడుటకు జ్యోతిష్కులు నిత్యమూ విధిగా నియమబద్ధమైన జీవితము గడపాలి.

5. జ్యోతిష్య ఫలితాలు, ఖచ్చితమైనవై, ఉపయోగపడాలిఅంటే , అవి ఒక రకంగా చెప్పాలంటె, గుర్తింపుగల జ్యోతిషునికి దైవానుగ్రహము వల్ల కలిగె మనోధైర్యంతొ చేతనమైన , చిత్త శుద్ధి గల భావనలు.

6. జాతకచక్ర విశ్లేషణలో జ్యోతిష్కుడు తను చెప్పబోవు ఫలితాలు జాతకునికి ఉపయొగపడాలనే సంకల్పముతొ తన గురువుని, ఇష్టదైవాన్ని ప్రార్ధించి, జ్యోతిష్య శ్రాస్తము పై నమ్మికతొ విశ్లేషణను ఆరంభించాలి.

7. ఏ గ్రహమూ ఏప్పుడూ ఏకాంతముగా ఉండదు.అన్ని గ్రహలు ఏల్లప్పుడు కలిసికట్టుగా పనిచెయును. జీవితములొ ఏజాతకుడైనా ఏసమయానికైన తత్కాల గ్రహసంపత్తియొక్క ఫలితాలను టొకుగా అనుభవించును. ఐతే ఆటొకుగా వచ్చె ఫలితాలలొ ఆయాగ్రహసంపత్తి రీత్యా కొన్ని గ్రహలకు నాయకత్వము కలుగును. అట్టి నాయకత్వము ఆనాటి గొచార స్తితి మరియు అయా జాతకుల దశా,భుక్తుల పై అధారపడిఉండును.

8. మూలంగా ఉన్నవి 27 నక్షత్రాలు,9 గ్రహలు,12 రాశులు మరియు 12 భావలు మాత్రమే. కాని నిరంతర గ్రహ సంచారము వలన, వాటి సంయోగాలు, పరస్పర మార్పు లు అసంఖ్యాకములుగా ఉన్నవి. యెసమయానికైన అట్టి అసంఖ్యాకమైన సంయోగాలు, పరస్పర మార్పు లు తొ జ్యోతిష్య ఫలితాలను ఒక కొణములొ నిరూపించుటకు గాని (లెక) అదేసమయానికే అదేఫలితాలను మరొ కొణములొ ఖండించుటకుగాని వీలుపడును. అందుచే భవిష్య ఫలితాల ను కనుగొనుటలొ

సంశయాలు/చికాకులు/ వివాదాలు యెర్పడును. జోతిష్కుడు అట్టి సంశయాలు/చికాకులు/ వివాదాలు తప్పించుకొనుటకు తన నైపుణ్యతను శ్రద్ధగా నిత్యమూ పెంచుకొవాల.

9. గ్రహతత్వము, భావతత్వము కలిపి పరిశీలించుటలొ వెనుక ఆవరించి ఉన్న రాశితత్వము యెన్నటికి మరువరాదు. గ్రహతత్వము, భావతత్వము మరియు రాశితత్వము యెల్లవెళలా వివరంగా పరిశీలించాల.

10. ప్రతి భావముయొక్క ఫలితాలను తప్పనిసరిగా జాతకుని ఆయుర్దాయము,లగ్నబలం మరియు లాభస్తాన బలములతొ మెళవించి విశ్లేషణ చెయాల.

11. జాతకుని పైగల పరిసరప్రభావమును నైపుణ్యతతొ సేకరించి న్యాయబద్ధంగాను/ తగురీతిలొను జాతక చక్ర విశ్లేషణలొ వాడాల. పరిసర ప్రభావాలకు తెలుసుకొనవలసినవి - జాతకుని వయస్సు, యొగ్యత, అభిరుచి, వారసత్వ విషయాలు,సాంఘిక విషయాలు, వైద్య చికిత్సా విషయాలు వంటి తదితర విషయాలు.

12. పైనేర్పుతొ పరిశీలించిన ఫలితాలను క్రొడీకరించుటలొ తొందరపడవలదు - అటులనె భయపడరాదు.

13. విశ్లేషణలొ గ్రహించిన ఫలితాలను వివరించుటలొ - అవి చెడ్డవైన, మంచివైనా సరే జాతకునికి ఉపయొగపడు రీతిలొ తెలియచెయాల.

14. ఒక జాతక చక్ర విశ్లేషణలొ వివిధ జోతిష్యపద్ధతులను ఏవిధముగాను కలుపరాదు.

15. జోతిష్కునకు ఫలితాల పరిశీలనలొని సఘటనలవల్ల ఆందొళన గాని, జాతకునిపై వ్యక్తిగత ప్రేమానురాగాలు గాని పనికిరావు. అట్టి ఆందొళనలు, ప్రేమానురాగాలు ఫలితభాగ నిర్ణయాలలొ పక్షపాతవైఖరికి, దారితీయును. సర్వసాధరణముగా ఈ క్రింది విషయాలలొ ఆందొళనలు, ప్రేమానురాగలు పక్షపాత వైఖరికి దారితీయును అనిగ్రహించాల.

అ) జాతకచ్చక్రము స్నెహితునిది గాని / బంధువుదిగాని ఐతె.

బి) ముందెప్పుడైన పరిశీలించిన జాతకాన్ని తిరిగి పరిశీలన ప్రారంభించినపుడు.

సి) ముందెప్పుడైన చెప్పిన ఫలితాలను తిరిగి పరిశీలన చెయుచున్నచొ.

ది) క్లిష్టమైన కుటుంబ వ్యవహరాలు, ఆర్ధిక సమస్యలు, వైద్యచికిత్సా విషయాలు మొదలైనవి.

16. జోతిష్యం లొ గణితభాగము తగిన శ్రద్ధతొ పాటించాల. కాని గణితంలొ అతిగా శ్రద్ధ చూపి సూక్షామాతిసూక్ష విలువలకు పోవుచున్నచొ ఫలితనిర్ణయాలలొ జోతిష్కుని నైపుణ్యత

దెబ్బతినగలదు. శాస్త్రములోని గణితభాగము పరిమాణాత్మక విలువల వివరణ తెలుపగా, ఫలితభాగము గుణాత్మకమైన నిర్ణయాల లో తోడ్పడును. కావున రెండిటిని జ్యోతిష్యుడు తన నెర్పుతో తెలివిగా ఉపయోగించుకోవాలి

17. జోతిష్యుడు నియమబద్ధమైన జీవితము గడుపుచూ, జోతిష్య శాస్త్రమును అవగాహన చెసుకొని, తగు జాగ్రత్తతో జాతక చక్ర విస్లేషనకు పూనుకొనినచొ ఉపయోగకరమగు ఫలితాలు తప్పక వెలువడును.

18. ఫలితభాగంలో జోతిష్యుని సహజజ్ఞానము, అంతర్ ద్రుష్టి (ఇంట్యూషన్) ముఖ్యపాత్ర కలిగి ఉంటుంది.పంచేంద్రియాలను క్రమపద్ధతిలో ఉంచినచొ అట్టి సహజజ్ఞానము,అంతర్దృష్టి,అంతర్బుద్ధి మంచిగాఉండును. అందులకై ప్రతివారు క్రుషిచేయాలి.

19. మానవుని సామన్య స్థాయిలోని వివేకము ఫలితభాగంలో చాలాప్రధానమైనది.

20. ఇతర శాస్త్రాలలొ మాదిరి జోతిష్య శాస్త్రమునకు కూడా కొన్ని హద్దులు కలవు. మంచిఫలితాలకొరకై ఈ శాస్త్రమును హద్దులు మించకుండా వాడుకొవాలి.

21. అందరికి తెలియచెయవలసిన విషయము - జోతిష్యము దైవసంబంధమైన శాస్త్రము. దైవక్రుప, దైవసహయము లేనిదే యెప్పుడుపడితె అప్పుడు, యెవిషయమంటె ఆవిషయము, యెవరుపడితేవారు తెలుసుకొనజాలరు/ చెప్పలేరు.

22. జోతిష్య ఫలితభాగంలొ కర్మసిధాంతం యొక్క పాత్ర మరువరానిది. గ్రహాల ద్వారా జాతకుని ప్రారబ్ధ, సంచిత,ఆగామి కర్మలు అతని ఆత్మ పై పనిచెయగా, వంశానుగత వారసత్వ విషయాలు, పరిసరప్రభావాలు శరీరపై పనిచెయును.ఈ కరణంగా ఒకె సమయములొ జననమొందిన వారి జాతకచక్రాలు ఒకటే అయినా జీవితాలలొ తేడాలు వస్తాయి. జాతకచక్రములొ సూచించు ఫలితాలను అనుభవించుటలొ పూర్వ జన్మ(పుణ్య/పాప) కర్మలు కలుస్తాయి. జాతకుని ఆత్మ పూర్వ జన్మ కర్మతొ ముందుకు పొవు మర్గాన్వెషణలొ ఉండును. జాతకచక్రములొ గ్రహాలు తెలుపుతున్న ఫలితాలకునూ అతని ఆత్మ యెప్పటికప్పడు యెన్నుకొను మార్గానికి మారుపులు/చెరుపులు వుండవచ్చును /వుండకపొవచ్చును. అనగా జననజాతక చక్రము నుండి వచ్చు ఫలితాలను అతని ఆత్మ స్వీకరించవచ్చు లేక స్వీకరించకపొవచ్చును. ఇట్టి తేడాలవలన పూర్వజన్మ లొని కర్మలొ తేడాలతొ ఒకేసారి జన్మించినను వారి జీవితాలు తేడాగా ఉంటాయి. ఉదహరణకు: ఒకని ఆత్మ ను ఒక తరగతిలొని విద్యార్ధితొ పొల్చండి - విద్యార్థులందరికి పాట్యప్రణాళిక, బొధనా పద్ధతి ఒకటే. కాని వారి అవగాహనాశక్తి, యుక్తి వేరువేరుగా ఉండును. ఒకే జాతకచక్రమునుండి

వచ్చు ఫలితాలు పొట్నప్రణాళికా వివరాలవంటివి. - వాటి అవగాహ నాశక్తి, యుక్తి ఆ జాతకుని అత్మ స్వీ కరించటముపై అధారపడిఉంది. అందువల్ల వారివారి జీవితానుభవాలలో తేడాలు వచ్చును.

23. జోతిష్య శాస్త్ర ము తరతరాలుగా మానవు ని క్రుషితో పెరిగొందుతొంది. ఈశాస్త్ర ము యొక్క సార్ధకతకు జోతిష్కుడు మరియు జాతకుడునూ జాతకాలలో సూచించు హద్దులను, ఈజన్మకున్న కర్తు త్వ మునూ అర్ధం చెసుకొవాల.

24. జీవితములో అధ్యాత్మిక అభివృ ధియొక్క ఆవస్యకతను జోతిష్కుడూ మరియు జాతకులూ గ్రహించిననాడు ఈ జోతిష్యశాస్త్ర ముయొక్క నిజ విలువ వెల్లడగును.

***

**అనుభవముతొ వ్రాసినపై సూత్రాలకు ముగింపు పలుకుట కష్టము.**

**కావున యెవరైన సరే వారి వారి అనుభవానుసారముగా మరిన్ని సూత్రాలు కలిపి తదితరులకు తెలియచెయగలరని భావిస్తున్నాను**

***